## క్లుప్తంగా

### నూతన వధువుకు బంగారు మంగళ సూత్రాల వితరణ




**భవానీపురం(విజయవాడపశ్చిమ):** విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ పైపులరోడ్ చెందిన నూతన వధువు వెంకట సాయి శ్రావణి జ్యోతికి అప్పన వెంకట కృష్ణయ్య కామేశ్వరమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అప్పన వెంకట సత్య సాయి బాబు, వాసవి క్లబ్ విజయవాడ లోటస్ ప్రెసిడెంట్ అప్పన మధురవాణి బంగారు మంగళ సూత్రాలు, పట్టు వస్త్రాలు వితరణ చేశారు. విజయవాడకు చెందిన నూతన వధూవరులు వెంకట సాయి శ్రావణి జ్యోతి, వెంకట నవీన్‌ల వివాహం ఈ నెల 6వ తేదీ రాత్రి 11 గంటలకు ద్వారకా తిరుమలలోని ఎస్‌వీఎస్ కల్యాణ మండపంలో జరుగనుంది. ఈ క్రమంలో వన్‌టౌన్‌లోని ట్రస్ట్ కార్యాలయంలో శనివారం సత్యసాయి బాబు, మధురవాణిలు నూతన వధువును ఆశీర్వదించి మంగళ సూత్రాలు, పట్టుబట్టలు, పండ్లు అందజేశారు.

### 5, 7 తేదీల్లో విద్యార్థులకు పోటీలు

**పటమట(విజయవాడతూర్పు):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ – అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 5న స్వచ్ఛమైన గాలి, నీలి ఆకాశం నాలుగో అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తున్నామని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5,7 తేదీల్లో నిర్వహించే ఈ దినోత్సవంలో 5వ తేదీన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోపాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు, సైన్స్ ఫెయిర్, ప్రయోగాలు, సృజనాత్మక పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 7న సైకిల్ థాన్ – వాక్ థాన్ ఈట్ స్ట్రీట్ నుంచి ప్రారంభిస్తామని పేర్కొన్నారు. బెంజ్ సర్కిల్ వరకు పర్యావరణ అనుకూలమైన రవాణా విధానాల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని లక్ష్యంగా పెట్టుకోవాలని సైకిల్ థాన్ – వాక్ థాన్ నిర్వహిస్తున్నామన్నారు. ఆయా తేదీల్లో జరిగే కార్యక్రమంలో నగరవాసులు పాల్గొనాలని కోరారు.

### సామాజిక రుగ్మతలు రూపుమాపాలి

**గుణదల (విజయవాడ తూర్పు):** భారతదేశం అన్ని రంగాల్లో పురోగమిస్తున్నా సమాజంలో కొన్ని రుగ్మతలు మాసిపోవటం లేదని విజయవాడ దూరదర్శన్ ప్రాంతీయ అధికారి జి.ఏడుకొండలు అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న స్పందన – 2023 కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజం అభ్యుదయం వైపు అడుగులు వేయాలంటే విద్యార్థులు ద్వారానే సాధ్యమని తెలిపారు. సామాజికంగా ఉన్న రుగ్మతలను రూపుమాపేందుకు నేటి యువతరం కృషి చేయాలని కోరారు. కేవలం విద్యకే పరిమితం కాకుండా సామాజిక అంశాల పై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, అధ్యాపకులు శ్రీకుమార్, శేఖర్, సహాయ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

### స్వరలయ రాగ సమన్వితం మృదంగ లయ విన్యాసం




**విజయవాడ కల్చరల్:** లయనాద కళా స్రవంతి ఆధ్వర్యంలో దుర్గాపురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న లంకా వెంకటేశ్వర్లు సంస్మరణ సంగీతోత్సవాలు శనివారం ముగిసాయి. ఆర్.విజయలక్ష్మి వయోలిన్‌పై సద్గురువు కీర్తనలు మధరంగా పలికించారు. గాయక సార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు సంగీత విద్యార్థులు నిర్వహించిన లయ విన్యాసం స్వర రాగ తాళ యుక్తంగా సాగింది. చివరిగా యువ సంగీత కళాకారిణులు లంకా తేజస్వి, నడిమర్తి లోహిత దత్త త్యాగరాజ స్వామి, ముత్తుస్వామి, దీక్షితార్, శ్యామశాస్త్రి, అన్నమయ్య సంకీర్తనలతో పాటు జయము జయము రామానాథ, వరలక్ష్మీ నమోస్తుతే, ఉపచారములు, సదా చలేశ్వర స్వామి, వరదానమిచ్చితే కీర్తనలు ఆలపించారు. కె.ఆదినారాయణ, కె.అరవింద్ మృదంగంపై గాయత్రి విభావరి వయోలిన్‌పై వాద్య సహకారం అందించారు. నిర్వాహకులు సంగీత కళాకారులను ఆత్మీయంగా సత్కరించారు.

### గుర్తు తెలియని మృతదేహం

**భవానీపురం:** ఇబ్రహీంపట్నంలోని వీటీపీఎస్ కూలింగ్ కెనాల్ స్టేజ్–2 గేట్ వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఒక వ్యక్తి మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయసు కలిగి శరీరంపై వంకాయ రంగు, సిమెంట్ రంగు, తెలుపు రంగులతో హాఫ్ హ్యాండ్స్ టీ షర్టు ధరించి ఉన్నాడు. నీలం, కాఫీ రంగు గళ్ల లుంగీ, ఎరుపు మొలతాడు ఉన్నాయి.



44వ డివిజన్‌లో కొత్త పింఛన్ నగదు, పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రత్నకుమారి, దుర్గారావు



45వ డివిజన్‌లో కొత్త పింఛన్‌దారులకు చీరె, పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మాధురి లావణ్య, కృష్ణ



చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి, కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ తదితరులు

# పేదల గుండెల్లో వైఎస్సార్ చెరగని ముద్ర

**పార్టీ జిల్లా కార్యాలయంలో మహానేతకు ఘన నివాళి**

**గాంధీనగర్(విజయవాడసెంట్రల్):** సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహనీయుడు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు కొనియాడారు. భవానీపురంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో వైఎస్సార్ వర్ధంతి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్ పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్ వంటి గొప్ప పథకాలను అందించి ప్రజల మనిషిగా మారారని తెలిపారు. ఆయన మరణ వార్త విన్న వెంటనే ఎన్నో గుండెలు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తన జనరంజక పాలనతో ప్రజలతో మమేకమయ్యారని పేర్కొన్నారు. వైఎస్సార్ పాలనలో ప్రజలు సుఖశాంతులతో జీవించారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆయన తండ్రి ఆశయాలను కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబు ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. వైఎస్సార్ కన్న కలలను నిజం చేస్తున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీ శైలజ రెడ్డి, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, దుర్గ గుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి పుణ్యశీల, దుర్గ గుడి మాజీ చైర్మన్ పైలా సోమి నాయుడు, జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు గౌస్ మొహిద్దిన్, పశ్చిమ నగర వైకాపా కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు, పార్టీ జిల్లా కమిటీ, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులూ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**డివిజన్లలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు...**

**చిట్టినగర్(విజయవాడపశ్చిమ):** మహానేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని చిట్టినగర్ సెంటర్‌లో పేదలకు అన్నదానం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు కొరికాని నాగు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం 500 మంది పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి అత్తులూరి పెదబాబు, అధ్యక్షులు పిళ్లా సూరిబాబు (జగ్గు) దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, మహమ్మద్ బాషా, డివిజన్ నాయకులు అయితా కిశోర్, కోళ్ల రజనీ, రాళ్లపూడి సూరిబాబు, జానీ, ముస్తాఫా, గురువులు, అమర్‌నాథ్, దుక్కా హరి తదితరులు పాల్గొన్నారు.

**గాంధీనగర్(విజయవాడసెంట్రల్):** 43వ డివిజన్‌లో పరిధిలోని ఊర్మిళ సుబ్బారావు నగర్‌లో ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద వర్ధంతి నిర్వహించారు. కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చర్చి సెంటర్ భవానీపురం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైఎస్సార్ , పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాదాల తిరుపతి రావు, బెవర నాగేశ్వరరావు, కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

41వ డివిజన్‌లోని మస్జిద్ రోడ్ లో కార్పొరేటర్ ఎండీ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో మహానేత విగ్రహానికి పూలమాల వేసి పారిశుధ్య కార్మికులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు.

40వ డివిజన్‌లోని బ్యాంక్ సెంటర్ వద్ద వైఎస్సార్ భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి పాల్గొన్నారు. 42వ డివిజన్ శివాలయం సెంటర్ వద్ద ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

39వ డివిజన్ పరిధిలోని నాలుగు స్తంభాల సెంటర్‌లో కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం పండ్లు పంపిణీ చేశారు. నాయకులు గుడివాడ రామకృష్ణ, ఏలూరు వెంకన్న, బోండా సాంబశివరావు, డీవీ రెడ్డి, మంటి కోటేశ్వరరావు, ఎద్దు సురేష్, జూలూరు నాగభూషణం, పులికొండ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**బీసీ సంక్షేమ భవన్‌లో...**

**భవానీపురం(విజయవాడపశ్చిమ):** గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌లోగల విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం ఏపీ విశ్వబ్రాహ్మణ, వడ్డీ కార్పొరేషన్ల చైర్మన్లు తోలేటి శ్రీకాంత్, సైదు గాయత్రి సంతోషిలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ నాయకులు ఎస్పీ శేషగిరిరావు, పి.రమేష్, వెంకటేశ్వరరావు, వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమానికి దిక్సూచి మహానేత వైఎస్సార్**

**వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):** దేశంలో సంక్షేమ పథకాలకు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి దిక్సూచి వంటి వారని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో సేవా కార్యక్రమాలను శనివారం విస్తృతంగా నిర్వహించారు. అందులో భాగంగా వెలంపల్లి శ్రీనివాసరావు మేయర్ రాయన భాగ్యలక్ష్మీతో కలిసి పలు చోట్ల జరిగిన వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నడిచిన బాటలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అద్భుతమైన సంక్షేమ కార్యక్రమాలను ప్రకటించి అమలు చేస్తున్నారని వివరించారు. బ్రాహ్మణ వీధిలో గల మరుపిళ్ల చిట్టి ఇంటి వద్ద ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ భాగ్యలక్ష్మి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పోతిన రాము, స్థానిక డివిజన్ పార్టీ ఇన్‌చార్జి తంగెళ్ల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. 51వ డివిజన్ తేలప్రోలు రాజా హైస్కూల్ వద్ద రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి చేతుల మీదుగా అందించారు. 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు తదితరులు పాల్గొన్నారు. వించిపేటలోని ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఆసిఫ్ కార్యాలయంలో వైఎస్ చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు రెహమాన్, జిలానీ, సయ్యద్ హై, ఫిరోజ్, సునీల్, సతీష్, నయీమ్, ఏసు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు గౌస్‌మొహిద్దీన్ వైఎస్ చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు షేక్ బడే మీయా, ఎండీ ఇక్బాల్, షేక్ నజీర్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు. పాతబస్తీలోని 38వ డివిజన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్‌కొఠారి వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిలానీ, కోళ్ల రాఘవేంద్రరావు, నరపత్‌సింగ్, పూర్ణశంకరరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



పేదలకు అన్నదానం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, పార్టీ నేతలు



నైజాంగేటు సెంటర్‌లో పేదలకు పండ్లు పంపిణీ చేస్తున్న గౌస్‌మొహిద్దీన్



39వ డివిజన్ నాలుగు స్తంభాల సెంటర్‌లో వైఎస్ చిత్రపటానికి నివాళి



వక్ఫ్‌బోర్డు జిల్లా కార్యాలయంలో వైఎస్ వర్ధంతి



ఊర్మిళానగర్‌లో వైఎస్ విగ్రహానికి నివాళి

## మరణం లేని మహనీయుడు వైఎస్సార్

**భవానీపురం(విజయవాడపశ్చిమ):** సూర్య చంద్రులు ఉన్నంత కాలం డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి పేరు అజరామరంగా నిలిచి పోతుందని, మరణం అనేది లేని మహనీయుడు వైఎస్సార్ అని పలువురు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు కొనియాడారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం గట్టు వెనుక ప్రాంతంలో వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యాధరపురం 44వ డివిజన్ పరిధిలోని లేబర్‌కాలనీలోగల కమ్యూనిటీ హాల్లో కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైలవరపు దుర్గారావు ఆధ్వర్యంలో వైఎస్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. తొలుత వైఎస్ ప్రతిమకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డివిజన్‌లోని నాలుగు సచివాలయాల పరిధిలో కొత్తగా మంజూరయిన 34 మంది పింఛన్‌దారులకు నగదు, పండ్లు, స్వీట్స్ అందచేశారు. కార్యక్రమంలో వీరంకి సత్యనారాయణ, పెద్ది రాజారావు, వి.లీలా మధు, జి.రామదాసు, ఇనపకుర్తి రాము, మోపిదేవి సీతారామయ్య, ఏజీఎల్ నారాయణ, శర్మ, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. విద్యాధరపురం కబేళా సెంటర్‌లోని 45వ డివిజన్ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య, డివిజన్ బాధ్యులు మైలవరపు కృష్ణ ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొత్త పింఛనుదారులకు చీరెలు, పండ్లు పంపిణీ చేశారు. దుర్బేసుల హుస్సేన్, ముత్తా వాసు, బి.కోటేశ్వరరావు, బోర మల్లేశ్వరరెడ్డి, ముత్యాల రాంబాబు, గురవయ్య, పీతల నాగు, సుంకర నారాయణ, గుండు శ్రీను, డి.రాము, ఆర్.కోటేశ్వరి, సీహెచ్ లక్ష్మణ్, గుండు లక్ష్మి, ఎం.పద్మ, యు.వెంకట్రావు, యు.దుర్గారావు, కె.శివ, ఎస్.కృష్ణ, వేణు పాల్గొన్నారు. 47వ డివిజన్ కార్పొరేటర్ గోదావరి గంగ, డివిజన్ బాధ్యులు గోదావరి బాబు ఆధ్వర్యంలో మరుపిళ్ల చిట్టిగారి పార్క్ వద్ద జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. దుర్గ గుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, దేరంగుల వెంకట రమణ, మద్దిల రామకృష్ణ, తాండ్ర ఇంద్ర, రెడపంగు క్రాంతి, కామళ్ల జోజి, వరకాల జోషి, కడిమెళ్ల కాళి, మద్దిరాల కమలాకర్, కట్టా ఆంజనేయులు, దుద్దుకూరి శివ, పగిడిపల్లి పాండు, హేమలత, భాస్కర్, ప్రవీణ్ పాల్గొన్నారు.



7వ డివిజన్‌లో పేదలకు అన్నదానం చేస్తున్న వెలంపల్లి, కార్పొరేటర్ గోదావరి గంగ



వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు



వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఏపీ జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్‌కొఠారి



శివాలయం సెంటర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



వైఎస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏపీ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఆసిఫ్



41వ డివిజన్‌లో వైఎస్ విగ్రహానికి నివాళి



40 డివిజన్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

## సంక్షేమ రథసారథి రాజన్న

**వించిపేట(విజయవాడపశ్చిమ):** సంక్షేమ రథసారథిగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఎప్పటికీ జనం గుండెల్లో నిలిచి ఉంటారని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దిన్ అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమం శనివారం వించిపేట, నైజాంగేటు సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌస్‌మొహిద్దిన్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు షేక్ బడే మియా, వడ్డాది సురేష్, ఎండీ ఇక్బాల్, ముత్యాల బాబు, షేక్ నజీర్, బలుసుపాటి బాబు, వడ్డాది అనిత, షేక్ నాగు, పద్మ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ 50వ డివిజన్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో గొల్లపాలెంగుట్టు, రాఘవరెడ్డి రోడ్డులో జరిగిన వైఎస్సార్ 14వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఎస్సీ సెల్ నాయకుడు మరియబాబు, వైఎస్సార్ సీపీ మహిళా నేత చాముండేశ్వరి వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కె.డెవిడ్, హేమంత్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



50వ డివిజన్‌లో రాజన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

## వైఎస్సార్‌ది మహోన్నత వ్యక్తిత్వం

**కంట్రోల్ రూం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు**

**గాంధీనగర్(విజయవాడసెంట్రల్):** మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిది మహోన్నత వ్యక్తిత్వమని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు కొనియాడారు. పోలీసు కంట్రోల్ రూం ఎదుట ఉన్న వైఎస్సార్ పార్క్‌లో మహానేత వైఎస్‌రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. పార్క్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఏ విధంగా ప్రజల పక్షం వహించాలి, అధికారంలో ఉంటే ప్రజలకే ఏయే మేళ్లు చేయాలని బాగా తెలిసిన వ్యక్తి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారన్నారు. అలాగే సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికారం చేపట్టారని, రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా చేసి ప్రజల మన్ననలు పొందారని చెప్పారు. పరిపాలనలో సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. అనేక సంస్కరణలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలు చరిత్రలో నిలిచిపోయాయన్నారు. 108 వాహనాన్ని చూస్తే వైఎస్సారే గుర్తు కొస్తారన్నారు. నేడు ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రానికి ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. వైఎస్సార్ ఆశయ సాధనకు పాటు పడుతున్నారన్నారు. తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్, ఆసిఫ్, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోలీసు కంట్రోల్ రూం ఎదుట వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు, తూర్పు ఇన్‌చార్జి అవినాష్ తదితరులు